కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

గొర్రెల పాకపై కుక్కల దాడి

40 గొర్రెలు మృతి.. రూ.5 లక్షల నష్టం

లాల్‌గడీమలక్‌పేటలో ఘటన

మేడ్చల్/శామీర్‌పేట, జూలై 28: కుక్కలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి. ప్రతి రోజు ఏదో ఒక చోట దాడికి తెగబడి.. నష్టం కలిగిస్తున్నాయి. తాజాగా, శామీర్‌పేట మండలంలో గొర్రెల పాకపై దాడి చేసి, తీవ్ర నష్టం కలిగించాయి. స్థానికుల కథనం ప్రకారం.. జీనోమ్ వ్యాలీ పీఎస్ పరిధిలోని లాల్‌గడీమలక్‌పేటకు చెందిన గొర్రెల వ్యాపారి వేటూరి నర్సింహ శనివారం సాయంత్రం రోజు మాదిరిగా 51 గొర్రెలను తన పాకలో కట్టేసి, ఇంటికి వెళ్లిపోయాడు. రాత్రిపూట అటుగా వచ్చిన కుక్కలు గొర్రెల పాకపై దాడి చేశాయి. కట్టేసి ఉన్న గొర్రెలను దారుణంగా కొరికి చంపేశాయి. 51 గొర్రెల్లో 41 గొర్రెలు మృతి చెందాయి. మరో 10 గొర్రెలు గాయాలపాలయ్యాయి. ఆదివారం ఉదయం గొర్రెల పాకకు వచ్చిన నర్సింహ చనిపోయిన గొర్రెలను చూసి కంగుతున్నాడు. కుక్కల దాడులను అరికట్టాలని పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి, నష్ట పరిహారం అందజేయాలని కోరారు.

బాలికపై లైంగిక దాడి.. కేసు నమోదు

వెంగళరావునగర్, జూలై 28: ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి ఓ బాలిక (17)పై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై ఎస్ఆర్‌నగర్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎస్ఆర్‌నగర్ పీఎస్ పరిధిలో ఉంటున్న బాలికకు మియాపూర్‌కు చెందిన బి.రాజు(28) ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమయ్యాడు. వీరిద్దరూ తరచూ మాట్లాడుకున్నారు. ప్రేమిస్తున్నానని, పెండ్లి కూడా చేసుకుంటానని నమ్మించి బాలికను తన ఇంటికి పిలిపించుకుని లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక గర్భం దాల్చడంతో.. అబార్షన్ కోసం మాత్రలు కూడా ఇచ్చాడు. అయితే, కొన్ని రోజులుగా బాలిక దిగులుగా ఉండటంతో అనుమానం వచ్చిన తల్లి ఆరా తీయగా.. జరిగిన విషయం చెప్పింది. కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

హాస్టల్‌లో హత్య

ఎస్ఆర్ నగర్‌లో దారుణం

వెంగళరావునగర్, జూలై 28: క్షణికావేశంలో రూమ్మేటైన ఉపాధ్యాయుడిని హాస్టల్‌లో హత్య చేశాడు. మద్యం మత్తులో స్నేహితుడితో కలిసి ఆలస్యంగా హాస్టల్‌కు వచ్చిన నిందితుడిని ప్రశ్నించడమే ఆ ఉపాధ్యాయుడి ప్రాణం మీదికి వచ్చింది. ఆవేశానికి లోనైన నిందితుడు తన వద్ద ఉన్న కత్తితో గొంతు కోసి చంపేశాడు. ఈ దారుణం ఎస్ఆర్ నగర్‌లోని హనుమ యోగాలక్ష్మి అన్న పూర్ణ బాయ్స్ హాస్టల్‌లో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి కథనం ప్రకారం.. కర్నూలు జిల్లాకు చెందిన వెంకటరమణ(38)ధరంకరం రోడ్డులోని ఓ ప్రైవేటు పాఠశాలలో నాలుగేండ్లుగా ఇంగ్లిష్ టీచర్‌గా పనిచేస్తూ.. ఎస్ఆర్‌నగర్‌లోని హనుమ యోగాలక్ష్మి అన్నపూర్ణ బాయ్స్ హాస్టల్‌లోని రూమ్ నం.10లో ఉంటున్నాడు. వెంకటరమణ ఉంటున్న షేరింగ్ రూమ్‌లోనే ఏలూరు నివాసి గణేశ్(28) కూడా రెండు నెలలుగా ఉంటున్నాడు. వీరితోపాటు ఇదే గదిలో కేశవ్‌సింగ్, అజయ్, అరుణ్ కూడా ఉంటున్నారు. క్షౌర వృత్తి చేసే గణేశ్ హాస్టల్ సమీపంలోనే ఉన్న సెలూన్‌లో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి మరో మిత్రుడితో కలిసి గణేశ్ మద్యం తాగాడు. తాను ఉంటున్న హాస్టల్ గదిలోకి వస్తూ తలుపులను కాలుతో తన్నాడు. దీంతో పెద్ద శబ్దం రావడంతో నిద్రలేచిన వెంకటరమణ ఇదేమిటని, ఎందుకు గొడవ చేస్తున్నావని ప్రశ్నించాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం గణేశ్

వెంకటరమణ (ఫైల్)

తన మిత్రుడితో కలిసి గదిలోనే బిర్యానీ తిన్నాడు. ఆ తరువాత కూడా తలుపును పెద్దగా చప్పుడు చేయడంతో మళ్లీ నిద్రలేచిన వెంకటరమణ.. శబ్దం చేసి మా నిద్రకు ఎందుకు భంగం కలిగిస్తున్నావని ప్రశ్నించడంతో.. అతడిపై గణేశ్ దాడికి పాల్పడ్డాడు. గణేశ్‌తో వచ్చిన మిత్రుడు అక్కడి నుంచి జారుకున్నాడు. ఆ సమయంలో గదిలో ఉన్న కేశవ్‌సింగ్, అజయ్ వెంటనే హాస్టల్ నిర్వాహకుడైన నాగేశ్వర్‌రావుకు ఫిర్యాదు చేసేందుకు కిందకు వచ్చారు. దీంతో గణేశ్ తన వద్దనున్న గడ్డం గీసే కత్తితో వెంకటరమణపై దాడి చేశాడు. గొంతు, చేయిపై కత్తితో దాడి చేసి, కోయడంతో వెంకటరమణకు తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే కుప్పకూలిపోయి మృతి చెందాడు. అనంతరం గణేశ్ అక్కడి నుంచి పారిపోయాడు. హాస్టల్ నిర్వాహకుడు, గదిలో ఉంటున్న కేశవ్ సింగ్, అజయ్‌పైకి వచ్చి చూడగా.. గదిలో వెంకటరమణ రక్తపు మడుగులో పడి ఉన్నాడు. వెంటనే 108కు సమాచారమిచ్చారు. 108 అంబులెన్స్ సిబ్బంది వచ్చి అతడిని పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. ఘటనా స్థలాన్ని ఎస్ఆర్ నగర్ డివిజన్ ఏసీపీ పి.వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి సందర్శించారు. గదిలోకి గణేశ్‌తో వచ్చిన అతడి మిత్రుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. హాస్టల్ నిర్వాహకుడు నాగేశ్వర్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

మూసారాంబాగ్‌లో చోరీ

మలక్‌పేటలో పెరిగిన నేరాలు..

మలక్‌పేట, జూలై 28:ఇంట్లో దాచిన బంగారు నగలు, రూ.17,500 నగదు చోరీకి గురైన ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మూసారాంబాగ్‌లో జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. మూసారాంబాగ్‌లోని జహీర్ రెసిడెన్సీ నాలుగో అంతస్తులో నివాసముండే డాక్టర్ అయేషా ఫర్వీన్ ఈనెల 15న తన బంగారు నగలను తన పడక గదిలో దాచిపెట్టారు. ఈ నెల 26వ తేదీన నగలు చూడగా కనిపించలేదు. నగల పక్కనే దాచిన నగదు కూడా కనిపించలేదు. ఆందోళనకు గురైన ఆమె ఇంట్లో పనిచేసే అను, కౌసర్, ఇన్నాను అడిగింది. వారి నుంచి పొంతనలేని సమాధానాలు రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దుండగుల దాడిలో వృద్ధుడి మృతి

సుల్తాన్‌బజార్, జూలై 28: గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో ఓ వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన బేగంబజార్ పీఎస్ పరిధిలో ఆదివారం చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ కథనం ప్రకారం.. యాకుత్‌పుర ప్రాంతానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ హకీం(72) కొంత కాలంగా ఫీల్‌ఖానాలో దుకాణం ఏర్పాటు చేసుకొని వాహనాల ఎల్లక్ట్రీషియన్ పనుల చేస్తున్నాడు. రోజు మాదిరిగానే శనివారం ఇంటి నుంచి బయలు దేరిన మహమ్మద్ అబ్దుల్ హకీం రాత్రి తిరిగి ఇంటికి వెళ్లకపోవడంతో కంగారుపడ్డ కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం ఫీల్‌ఖానాలోని దుకాణానికి వచ్చి తెరిచి చూడగా.. హకీం విగతజీవిగా పడి ఉన్నాడు. దీంతో కుటుంబ సభ్యులు బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అబ్దుల్ హకీం తలకు బలమైన గాయం కావడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు తలపై బలంగా కొట్టడం వల్లే తలకు గాయమై మరణించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 28: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఏసీపీ శ్రీనివాస్ కథనం ప్రకారం.. ప్రగతికాలనీలో కిష్టప్ప జీవిస్తున్నాడు. శనివారం అర్ధరాత్రి వరకు కిష్టప్ప (52) తన కొడుకు మహేందర్‌తో కలిసి మద్యం సేవించాడు. రాత్రి మద్యం తాగిన మహేందర్ తండ్రి కిష్టప్పను తోసి వేయడంతో కిందపడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. పోలీసులకు సమాచారమివ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు ఉన్నట్టు తెలిసిందని, అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ వెల్లడించారు.

ఆర్థిక నేరస్తుడి అరెస్టు

పోలీసుల అదుపులో క్యాప నాగేంద్ర ప్రసాద్ శర్మ

బాలానగర్, జూలై 28: ఆర్థిక నేరాలతో సంబంధం ఉన్న క్యాప నాగేంద్ర ప్రసాద్ శర్మను కేపీహెచ్‌బీకాలనీ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలోని స్పెషల్ టీం, కేపీహెచ్‌బీకాలనీ పోలీసులు బెంగళూరులో నిఘా పెట్టి నిందితుడిని అరెస్ట్ చేశారు. కడప జిల్లాకు చెందిన క్యాప నాగేంద్ర ప్రసాద్ శర్మ వైట్ కాలర్ నేరాలకు పాల్పడినట్లు ఏసీపీ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెంగళూరులో ఉన్న నిందితుడిని అరెస్ట్ చేసి, కోర్టు ఆదేశాలతో చర్లపల్లి జైలుకు పంపించినట్లు తెలిపారు.

ఇంట్లో చోరీ

కాచిగూడ, జూలై 28: ఇంట్లో నగదు దొంగిలించిన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ కథనం ప్రకారం.. గోల్నాక నివాసి అక్షయ్ బోనాల సందర్భంగా శనివారం మేకలను విక్రయించగా వచ్చిన రూ.60వేల నగదును ఇంట్లో దాచిపెట్టాడు. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి ఇంట్లోకి ప్రవేశించి రూ.60వేలు ఎత్తుకెళ్లారు. ఆదివారం తెల్లవారు జామున చూడగా.. నగదు కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర | భారత సరకార్ కా ఉద్యమ | एक परिवार एक बैंक

జోనల్ కార్యాలయం: ఇం.నెం. 4-3-448 నుండి 460 & 465 నుండి 468, మొదటి అంతస్తు, వినూత్న పిట్టీస్ మెజెస్టీ, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ ఆ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (సెక్యూర్డ్ క్రెడిటార్)** యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/ భౌతిక/ లాంఛనప్రాయ స్వాధీనం చేసుకున్నవి మొత్తం + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు రాబట్టుకొనుట కొరకు **''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన **06-09-2024న** విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర.సం.	రుణగ్రహీత మరియు హామీదారు పేరు	బకాయి మొత్తం
1	**1) M/s నవజీవన్ ఎంటర్‌ప్రైజెస్,** డి.నెం.8-2-109, లేక్ సమీపాన, కర్మాన్‌ఘాట్, సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ-500079, **2) M/s నవజీవన్ ఎంటర్‌ప్రైజెస్,** ఇం.నెం.4-102/1, ప్లాట్ నెం.6, ఇన్నాపూర్, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి, తెలంగాణ-500070, **3) శ్రీ కిషోర్ కుమార్ చైదరి,** యజమాని, 7-3-70, బైరమల్‌గూడ, సాగర్ రింగ్ రోడ్, సరూర్‌నగర్, హైదరాబాద్-500079. **4) శ్రీ కిషోర్ కుమార్ చైదరి,** ప్లాట్ నెం.209, 2వ అంతస్తు, ఆధిష్ట పెవిలియన్, ఎమ్‌ఎమ్‌ఎస్ హాస్పిటల్ మరియు అక్షర స్కూల్ సమీపాన, మల్లికార్జున నగర్, సాగర్ రింగ్ రోడ్, హైదరాబాద్-500079, **5) శ్రీ జయంతి పటేల్ (హామీదారు),** 7-3-70, బైరమల్‌గూడ, సాగర్ రింగ్ రోడ్, సరూర్‌నగర్, హైదరాబాద్-500079. **6) శ్రీ జయంతి పటేల్ (హామీదారు),** ఇం.నెం.4-102/1, ప్లాట్ నెం.6, ఇన్నాపూర్, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి, తెలంగాణ-500070.	**రూ. 1,04,99,898/-** (ఒక కోటి నాలుగు లక్షల తొంభై తొమ్మిది వేల ఎనిమిది వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: శ్రీ కిషోర్ కుమార్ చైదరికి స్వంతమై ఉండి, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ మండలం, ఇన్నాపూర్ వద్ద గల సర్వే నెం.154, 237, 238 మరియు 239లో 2187 చ.అ.ప్లింత్ ఏరియా గల, 267 చ.గజాలు విస్తీర్ణం, ప్లాట్ నెం.6లో నెం.4-102/1 కలిగిన ఇల్లు యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.5, **దక్షిణం:** ప్లాట్ నెం.7, **తూర్పు:** 30' వెడల్పు రోడ్, **పడమర:** ప్లాట్ నెం.13.	
	రిజర్వు ధర: రూ. 64,60,000/-	**బయానా (EMD): రూ. 6,46,000**
2	**1) M/s బెనెక్ట్ ఇండస్ట్రీస్,** ప్లాట్ నెం.40 మరియు 41, ఫేజ్ IV, ఐడిఎ చెర్లపల్లి, మేడ్చల్ మల్కాజ్గిరి, హైదరాబాద్-501301, 2) **M/s బెనెక్ట్ ఇండస్ట్రీస్,** నమోదిత కార్యాలయం: 8-3-222/1/1/సి, మధురానగర్, యూసుఫ్‌గూడ, మెయిన్ రోడ్, హైదరాబాద్-500038, 3) **శ్రీ** సురేష్ పంచారియా, ఇం.నెం.8-3-678/42/ఇ/6, 7, 8/ఎ, ప్లాట్ నెం.413, మై హోమ్ అపార్ట్‌మెంట్స్, నవోదయ కాలనీ, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073, **4) శ్రీ యేషువర్ధన్ దాసరి,** 17-2-314/1/ఎ/1, ప్లాట్ నెం.1, కుర్మగూడ, సైదాబాద్, హైదరాబాద్-500059	**రూ. 3,56,54,232/-** (మూడు కోట్ల యాభై ఆరు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) మరియు దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: హైదరాబాద్-500059, సైదాబాద్, కుర్మగూడ వద్ద గల, ఇం.నెం.17-2-314/1/ఎ/1 కలిగిన, సర్వే నెం.89లో 233.33 చ.గజాలు (భూమి విస్తీర్ణం) ప్లాట్ నెం.1 వద్ద గల, గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు, మూడవ అంతస్తు లో గల భూమి/ ఇల్లు యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: 20' వెడల్పు రోడ్, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: పొరుగువారి ఇల్లు,	
	రిజర్వు ధర: రూ. 1,56,00,000/-	**బయానా (EMD): రూ.15,60,000/-**
3	**1) M/s సర్జికల్ స్టాప్లర్స్ ఇండియా,** 1వఅంతస్తు, ఇం.నెం.5-5-35/154/ఎ, ప్రశాంత్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **2) దేవకినందం కోదూరి, M/s సర్జికల్ స్టాప్లర్స్ ఇండియా** యొక్క యజమాని, ఫ్లాట్ నెం.206, శ్రీ రామ టవర్స్, సంగీత్ నగర్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, **3) కోదూరి శివ పార్వతి,** ఫ్లాట్ నెం.206, శ్రీ రామ టవర్స్, సంగీత నగర్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072.	**రూ. 90,09,899/-** (తొంభై లక్షల తొమ్మిది వేల ఎనిమిది వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: 660 చ.అ. విస్తీర్ణం, మున్సిపల్ ఇం.నెం.11-20-46/301, ప్లాట్ నెం.46, సర్వేనం.5 కలిగిన సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి సబ్‌జిల్లా, సరూర్‌నగర్ గ్రామం వద్ద గల, జనప్రియ రెసిడెన్సీ, 3వ అంతస్తు, ఫ్లాట్ నం.301 యావత్తు, **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, మరియు మెట్లకు దారి, తూర్పు: ఫ్లాట్ నం.302, దక్షిణం: ఖాళీ, పడమర: ఖాళీ.	
	రిజర్వు ధర: రూ. 15,00,000/-	**బయానా (EMD): రూ.1,50,000/-**
4	**1) M/s తేజస్వి టొన్నో ఫ్యాబ్ ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని భాగస్వాములు: శ్రీ పొట్లూరి సుబ్రమణ్యేశ్వర రావు మరియు శ్రీ మాగం జవహర్ బాబు,** ప్లాట్ నెం.206/1, ఫేజ్ II, IDA, చెర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500051. **2) శ్రీ పొట్లూరి సుబ్రమణ్యేశ్వర రావు M/s తేజస్వి టొన్నో ఫ్యాబ్ ఇండస్ట్రీస్ యొక్క భాగస్వామి,** ఇం.నెం.1-241/269 మరియు 270, భవాని నగర్, కాప్రా, ఇసిఐఎల్ పోస్ట్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500062. **3) శ్రీ మాగం జవహర్ బాబు, M/s తేజస్వి టొన్నో ఫ్యాబ్ ఇండస్ట్రీస్ యొక్క భాగస్వామి,** ఇం.నెం.1-241/208, రోడ్ నెం.6ఎన్, భవాని నగర్, ఇసిఐఎల్ పోస్ట్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500062. **4) శ్రీ పి.మనోజ్ కుమార్ (హామీదారు) తండ్రి శ్రీ పి.సుబ్రమణ్యేశ్వర రావు,** నివాసం: ఇం.నెం.1-241/269 మరియు 270, భవాని నగర్, కాప్రా, ఇసిఐఎల్, హైదరాబాద్-500062. **5) శ్రీమతి పి.లక్ష్మి తేజస్విని (హామీదారు) తండ్రి శ్రీ పి.సుబ్రమణ్యేశ్వర రావు,** నివాసం: ఇం.నెం.1-241/269 మరియు 270, భవాని నగర్, కాప్రా, ఇసిఐఎల్, హైదరాబాద్-500062.	**25.05.2022 నాటికి రూ. 6,41,55,207/-** (ఆరు కోట్ల నలబై ఒక్క లక్షల యాభై ఐదు వేల రెండు వందల ఏడు రూపాయలు మాత్రమే) మరియు 23.05.2022 నుండి దానిపై వర్తించని వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: ఎసిసి షెడ్-12292 చ.అ. ఆఫీస్ రూమ్ GF- 1492 చ.అ మరియు FF- 1492 చ.అ. పెంట్ హౌస్-746 చ.అ. బ్యాటరీ రూమ్ GF-770 చ.అ. FF-770 చ.అ. లేబర్ బిల్డింగ్ GF-324 చ.అ మరియు FF -324 చ.అ గల, విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు పెంట్ హౌస్‌తో బిల్టప్ ఏరియా మరియు 2325 చ.గజాలు విస్తీర్ణపు ప్లాట్‌తో, తెలంగాణ రాష్ట్రం-500051, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కాప్రా మండలం, చెర్లపల్లి గ్రామం, ఐడిఎ, ఫేజ్ II, సర్వే నెం.257 పార్ట్, నెం.206/1 కలిగిన ప్లాట్ వద్ద గల ఆస్తులు యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.203/9, దక్షిణం: 40'వెడల్పు బిటి రోడ్, పడమర: ప్లాట్ నెం.206/2.	
	రిజర్వు ధర: రూ. 6,00,00,000/-	**బయానా (EMD): రూ.60,00,000/-**
5	**1) M/s నర్ర కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నెం.డి1-202, కాంతి శికర అపార్ట్‌మెంట్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500082, **2) శ్రీ నర్ర శ్రీనివాస్, డైరెక్టర్ M/s నర్ర కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నెం.డి1-202, కాంతి శికర అపార్ట్‌మెంట్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500082, మరియు **శ్రీ నర్ర శ్రీనివాస్,** 301, 3వ అంతస్తు, శ్రీనిధి టవర్స్, ఎస్‌బిహెచ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డి గూడ, హైదరాబాద్-500073. **3) శ్రీమతి నర్ర అనిత, డైరెక్టర్ M/s నర్ర కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నెం.డి1-202, కాంతి శికర అపార్ట్‌మెంట్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500082, మరియు **శ్రీమతి నర్ర అనిత భర్త నర్ర శ్రీనివాస్,** 301, 3వ అంతస్తు, శ్రీనిధి టవర్స్, ఎస్‌బిహెచ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డి గూడ, హైదరాబాద్-500073. **4) శ్రీ నర్ర శ్రీనివాస్,** హామీదారు, 301, 3వ అంతస్తు, శ్రీనిధి టవర్స్, ఎస్‌బిహెచ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డి గూడ, హైదరాబాద్-500073. **5) శ్రీ నర్ర అనిత భర్త నర్ర శ్రీనివాస్,** హామీదారు, 301, 3వ అంతస్తు, శ్రీనిధి టవర్స్, ఎస్‌బిహెచ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డి గూడ, హైదరాబాద్-500073. **6) శ్రీ ఎమ్.శ్రీహరి,** హామీదారు, ఫ్లాట్ నెం.204, పూజా రెసిడెన్సీ, బొల్లారం రోడ్, చైతన్య కాలేజ్ సమీపాన, శేరిలింగంపల్లి, మియాపూర్, హైదరాబాద్-500049. **7) శ్రీమతి పెద్ది విజయలక్ష్మి** హామీదారు, భర్త స్వర్గీయ శ్రీ పెద్ది సత్యప్రసాద్, ఇం.నెం.1-14, వీరంక లకులు, గుర్రాల లంక, పామిడిముక్కల, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-521250.	**రూ. 6,45,93,181/-** (ఆరు కోట్ల నలబై ఐదు లక్షల తొంభై మూడు వేల నూట ఎనబై ఒక్క రూపాయలు మాత్రమే) + దానిపై వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: శ్రీ నర్ర శ్రీనివాస్ పేరున గల, 3 BHK అపార్ట్‌మెంట్ గల, 1700 చ.అ. విస్తీర్ణం, హైదరాబాద్, ఎల్లారెడ్డిగూడ, ఎస్‌బిహెచ్ కాలనీ, ఎస్‌బిహెచ్ స్టాఫ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్, సర్వేనం.46, 47, 48, 49, 61, ఇం.నెం.8-3-988/25, 26, 27, శ్రీనిధి టవర్స్‌లోని 3వ అంతస్తులో ఫ్లాట్ నెం.301 యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **తూర్పు:** కారిడార్ మరియు ఫ్లాట్, **పడమర:** ఖాళీ, **దక్షిణం:** ఖాళీ	
	రిజర్వు ధర: రూ. 84,98,400/-	**బయానా (EMD): రూ. 8,49,840/-**
	స్థిరాస్తి వివరణ: శ్రీ ఎమ్.శ్రీహరి పేరున గల, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మదీనగూడ గ్రామం, బ్లాక్ నెం.1, పూజా రెసిడెన్సీ, సర్వే నెం.196/బి మరియు 197/ఎలో ప్లాట్ నెం.లు 35, 36, 37, 38, 39పై 1వ అంతస్తులో నివాస ఫ్లాట్ నెం.204 యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఖాళీ మరియు ఫ్లాట్ నెం.205, **తూర్పు:** ఖాళీ, **పడమర:** కారిడార్	
	రిజర్వు ధర: రూ. 35,20,000/-	**బయానా (EMD): రూ. 3,52,000/-**
6	**M/s నీర ఇంటర్నేషనల్, ప్రొప్రయిటర్: శ్రీ రతన్ పిల్లాయ్** ఇం.నం.8-2-598/A/9/1, ASCI కాలనీ, రోడ్ నం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500035. **2) శ్రీ రతన్ పిల్లాయ్** ఇం.నం. 8-2-686/7/7/C, శ్రీ లక్ష్మి నిలయం, రోడ్ నం. 12, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500034	**రూ. 4,45,68,832/-** (నాలుగు కోట్ల నలబై ఐదు లక్షల అరవై ఎనిమిది వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) ప్లస్ వర్తించని వడ్డీ మరియు భవిష్యత్ వడ్డీ ప్లస్ ఖర్చులు మరియు ఇతర చార్జీలు
	స్థిరాస్తి వివరణ: హైదరాబాద్, నల్లకుంట వద్ద గల రాయల్ విల్లాగా పిలువబడే MCH నం. 2-1-461, 2-1-462, 2-1-462/2, 2-1-463 కలిగిన ఆవరణలో కామన్ ఏరియాలు, బాల్కనీలు మరియు కార్ పార్కింగ్‌తో సహా 3115 చ. అ.విస్తీర్ణం, 1వ అంతస్తు, ప్లాట్ నం. F1వద్ద గల వాణిజ్య స్థిరాస్తి మొత్తం. **వాణిజ్య ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: స్టెయిర్ కేస్ మరియు ప్యాసేజ్, పడమర: ఖాళీ. **మొత్తం భూమి సరిహద్దులు:** ఉత్తరం: శ్రీ యాదవ్ ఇల్లు, దక్షిణం: శ్రీ అర్జున్ రావు ఇల్లు, తూర్పు: శ్రీ